

# సత్వంతవళి

ఎలక్ట్రాన్



**పరిణామవాదానుగుణమైన జీవోత్పత్తి క్రమమును వివరించుచు 'మెండెల్' అను జీవశాస్త్రజ్ఞుడు స్త్రీ పురుష సంయోజనము వలన కలుగు సంతతినందు సగ శాతము తండ్రి పోలికలను, సగ శాతము తల్లి పోలికలను పొందుటకు సంభావ్యత కలదని నిర్ధారించాడు.** జీవశాస్త్ర పాఠ్యగ్రంథం చదువుతున్న ముద్దుకృష్ణ ఒక్క క్షణం ఆగాడు. ఆగిన వెంటనే మరో ఆర్యోక్తి జ్ఞప్తికి వచ్చింది. తల్లి రూపమున పుట్టిన తనయులునూ, తండ్రి రూపమున పుట్టిన తనయులునూ అదృష్టవంతులగుదురు.

ముద్దుకృష్ణ "అమ్మా!" అని గట్టిగా, బాధగా అరిచి జుట్టు పీక్కున్నాడు. వంటింట్లో పని చేసుకుంటున్న ముద్దుకృష్ణ తల్లి జశోద ఆ గావుకేక విని, పుత్రరత్నం చదువును రుబ్బే గదికి పరుగెత్తుకొంటూ వచ్చి, "ఏమైందిరా కన్నా?" అని ఆదుర్దాగా ప్రశ్నించింది.

"ఏం జరిగిందా? నాకూ, చెల్లికీ అన్యాయం జరిగిపోయింది. అక్కకీ, తమ్ముడికీ న్యాయం జరిగింది" అన్నాడు వేదనగా.

"మేము నలుగుర్నీ ఎక్కువ తక్కువలు లేకుండా ఒకేలా చూస్తున్నాం కదరా కన్నా?" అంది జశోద ఏమనాలో తెలియక, ఏం జరిగిందో తెలియక.

"అనుకుంటే సరిపోతుందా? వాళ్ళిద్దరికీ నీ రూపురేఖలొచ్చాయి. చెల్లికీ, నాకూ నాన్నగారి రూపురేఖలొచ్చాయి, అది చాలదూ?" అన్నాడు ముద్దుకృష్ణ దిగులుగా.

జశోద ఆలోచనలో పడిపోయింది.

ముద్దుకృష్ణుడన్న మాటల్లో నూటికి నూరు పాళ్ళు నిజముంది. కొడుకు వైపు చూస్తూ అను నయంగా అంది. "కన్నా! నా కళ్ళకి మీరం దరూ ఒకేలా కనబడతా(రా!" అది అందమైన అబద్ధమని ఆమెకు తెలుసు. ఆ ఆలోచనలో కొంత నిజం లేకపోలేదనీ తెలుసు. ఎందు కంటే, వైభవం నడయాడే ఆ ఇంట్లో అందరూ చదువుల్ని అర్థరహితంగా చదివో, నిర్లక్ష్యం చేసో అడ్డగాడిదల్లా తిరుగుతూ అత్తెసరు ప్రాభ వంతో నెట్టుకొచ్చేవారే.

"అమ్మా, నువ్వు అందమైన నాన్నని ఎందుకు పెళ్ళి చేసుకోలేదూ?" అని అడగాలని పించింది ముద్దుకృష్ణకి. అయినా అమ్మన లాంటి ప్రశ్నలడగకూడదని అడగలేదు. పెళ్ళికి ముందు జశోద కూడా, "నాన్నా మీకింతకంటే అందమైన కుర్రవాడు దొరకలేదా?" అని అడుగుదామనుకొంది. తండ్రిని ఎదిరించే ధైర్యం లేక అడగలేకపోయింది.

"వసుదేవుడికీ, రోహిణికీ పుట్టిన బల రాముడు తెలుపు. వసుదేవుడికీ, దేవకికీ పుట్టిన కృష్ణుడు నలుపు. ఇద్దర్నీ పెంచిన నంద గోపుడి భార్య యశోద వాళ్ళని ఒకేలా చూసింది. మరో సంగతి నల్లగా ఉన్నా కృష్ణుడే ఖ్యాతిచెందాడు. రంగు అడ్డమొచ్చిందా?" జశోద ముద్దుకృష్ణని బుజ్జగించడానికి ప్రయ త్నిస్తూ అంది.

"నల్లగా ఉన్నా ఛాయాచిత్రాల్లో అందంగా కనబడేవారు చాలామందే ఉన్నారు. కానీ నా మొహాన అదీ లేదుగా?" అన్నాడు ముద్దుకృష్ణ.

"నేను మీ అందర్నీ కన్న తల్లినిరా. నా కంటి కటకానికి మీరందరూ ఒకేలా కనబడ తారు. చదువు మీద ధ్యాసపెట్టు" అంటూ, ముద్దుకృష్ణ మనోగతం అవగతమైన జశోద ఆ గది వదిలింది. ముద్దుకృష్ణ మరోసారి జుట్టు పీక్కొని, పుస్తకాన్ని విసిరికొట్టి తలగడలో తలదూర్చాడు.

రాత్రి రెండింటికి వచ్చిన భర్త కాళీ వరప్రసాదరావుతో జశోద భేటీ వేసుకుంది.

"మన పెద్దాడికి చలనచిత్రాల్లో నటిద్దామని చాలా కుతూహలంగా ఉంది. వాడి సంగతి కాస్త చూడరాదూ?" అని ప్రారంభించింది జశోద.

"ఏం అర్హతలున్నాయని?" వరప్రసాదరావు ప్రశ్నించాడు.

"ప్రఖ్యాత చలనచిత్ర దర్శక, నిర్మాతలైన మీరు వాడికి తండ్రి. ఇది మొదటి అర్హత. వైద్యం చదవబోయి వేషం కట్టాను" అన్న మన భారతీయ చలనచిత్ర నటీనటుల అభిభాషణల కనువుగా, మనకన్నా కూడా వైద్య విద్య చదివే అర్హతకోసం ప్రస్తుతం జీవశాస్త్రం ప్రధాన పాఠ్యగ్రంథంగా పన్నెండో తరగతి చదువుతు న్నాడు. ఇది రెండో అర్హత. ఇప్పుడు చదు వులూ, వ్యాపకాలూ గతకాలపు కులవృత్తుల వలె వంశానుగతంగా మారిపోయాయి. చలన చిత్ర రంగంలో ఉన్నవారి సంతానం ప్రేక్షకుల నాడి పట్టుకోవాలి కానీ, రోగుల నాడి కాదు. ఇదో మంచి కారణం, చాలవా?" అప్పటికే బయట నిర్మాత ఖర్చుతో ఫుల్‌గా తాగి, మస్తుగా తిని వచ్చిన భర్తకి పెరుగు అన్నం పెట్టడానికి ప్రయత్నిస్తూ అంది జశోద.

"వాడికి నృత్యం చెయ్యడం రాదు" అన్నాడు వరప్రసాదరావు.

"వాడు విద్యాలయంలోని నిబంధనల ప్రకారం మధ్యాహ్నం వంటిగంట తరగతిలో, మండుటెండలో వారానికి రెండుసార్లు కర, పదవిన్యాసాలు చేస్తున్నాడు. ఇంట్లో దూర దర్శన్ తెరముందు పాటలు పాడుతూ, నాట్యం చేస్తూ కనబడే కళాకారుల్ని అనుకరిస్తూ అడుగులు వేస్తున్నాడు. అయినా మరో సంగతి అయిదు వందల ముక్కలుగా తీసిన దృశ్యాల్ని జోడించి ఓ నృత్యంగా తెరమీద చూపిస్తున్నారు మీరు. ఇప్పటి నాయికా నాయకులు నృత్యమనే పేరుతో వేస్తున్న వెర్రి, మొర్రి కుప్పిగంతులు మనవాడూ వెయ్యగలడు. తల విరుపులు, మొలకదలికలూ చెయ్యగలడు. గేయాలు రాసే వాడూ, సంగీతం సమకూర్చేవాడూ, నృత్యం చేయించేవాడూ, ముక్కల్ని అతికేవాడూ ప్రతిభా వంతులైతే – అడుసుతొక్కే కాళ్ళూ, బట్టలుతికే చేతులూ నాట్యముద్రలు వేస్తున్నట్టుగానే కన బడతాయి"

"మనవాడికి ఉచ్చారణ లోపాలున్నాయి. వత్తులు సరిగా పలకలేడు. వాడికి సంభాష ణలు చెప్పడం చేతనవదు" వరప్రసాదరావు వత్తి చెప్పాడు నిర్మొహమాటంగా.

"మీకు ప్రతీదీ సమస్యగానే కనబడుతోంది. వత్తులున్న సంభాషణలు వచ్చినప్పుడల్లా నేపథ్య సంగీతం శృతి పెంచండి. మద్దెల, తబలాల దరువులో మనవాడి బాదలూ గాదలూ ప్రేక్షకు లకి వినిపించవు. అయినా నాకు తెలియ కడుగుతానూ, ఒక్క అక్షరం ముక్కయినా తెలుగు రాని ఉత్తరాది భామల చేత అరువు

## విద్యుత్ పొదుపు సూత్రాలు



బల్బులను, ట్యూబులను దుమ్ము ధూళి లేకుండా తుడవాలి.

❋ ఫ్రిజ్‌ను వారానికోమారు డీఫ్రాస్ట్ చేయాలి. ఫ్రిజ్‌ను ఎక్కువసార్లు తెరవకూడదు. వాతావరణం చల్లగా వున్న సమయంలో, వర్షా కాలంలో, చలికాలంలో ఫ్రిజ్‌ను సాధ్యమైనంత వరకు ఉపయోగించవద్దు.

❋ మనం చూడాల్సిన కార్యక్రమాలైపోగానే టీవీ ఆపేయాలి. టీవీని రిమోట్‌తో ఆపినా, స్విచ్‌ని ఆఫ్ చేయాలి.

❋ ముఖ్యంగా ఇంట్లో నుంచి బయటికి వెళ్ళేప్పుడు స్విచ్‌లన్నీ ఆఫ్‌లో వున్నాయోలేదో చూసుకోవాలి. ఎందుకంటే కొన్నిసార్లు మరచి వెళ్ళే ప్రమాదం కూడా వుంది.

❋ ఎయిర్ కూలర్‌ను, ఎ.సి.ని వీలైనంత తక్కువగా వాడటానికి ప్రయత్నించండి.

❋ వేడి నీటి కోసం హీటర్‌ను వాడకండి.

❋ వంద వాల్టుల బల్బులకి బదులు, జీరో వాల్టు బల్బులు రెండింటినీ వాడండి.

❋ ఇంటర్‌నెట్‌ని అవసరమైనంత మేరకే ఉపయోగించుకోండి. కరెంటు బిల్లు పెరగడంతోపాటు, ఫోన్ బిల్లు కూడా పెరుగుతుంది.

❋ కరెంటుతో పనిచేసే వస్తువులను కొనే ముందు అవి ఎంతవరకు మనకు ఉపయోగ పడతాయో ఆలోచించాలి. అన్నింటికన్నా ముఖ్యమైనది ఇంట్లో అందరికీ కరెంటును ఎలా వాడాలి అన్న విషయంపై సరైన అవగాహన వుండాలి. లేనిపక్షంలో ఏ ఒక్కరు పొదుపు చేయా లని చూసినా అది జరగదు. అందువల్ల అందరికీ కరెంటు పొదుపు చేయాలన్న గమనం వుం డాలి. అప్పుడే కరెంటును పొదుపుగా వాడి డబ్బునూ ఆదా చేయొచ్చు. ఇలా పాటిస్తే తప్ప కుండా కరెంటు పొదుపు అవుతుంది.

– డి.బి.

## శ్రీ సత్యసాయిబాబా సూక్తులు



**కర్మలు తాత్కాలికంగా**
**కలిమినొసగినా**
**ధార్మిక దృష్టి సద్గతికి దారితీయును**
**సోమరికన్నను శత్రువు లేదు**
**మంచి మాట కన్న మిత్రుడు లేడు**
**యువతకు క్రమశిక్షణ ప్రాణము**
**అది నశించిన మన జాతికే**
**లోపము**
**కలిమి గలిగిన పూజలకన్న**
**అలుపెరుగని మానవసేవయే మిన్న**
**క్రతువులు నూరు చేయుటకన్న**
**భగవన్నామ జపమే చాల శ్రేష్ఠము**
**సందేహాలకు సమాధానమిస్తాను**
**సమాధానాలను సావధానంగా**
**ఆచరించండి**
**జీవుడు దేవుడు ఒకడే**
**శివము వెళ్ళిన వెనుక ఈ శరీరమే**
**శవము**
**ప్రేమే జగము జగమే ప్రేమమయం**
**కాన భగవంతునిపై నిష్కామ ప్రేమ**
**నుంచుము**
**బోధలు వినండి బాధలు మరువండి**
**శోధనలు చేయకండి సత్యాన్ని**
**విడువకండి**

సేకరణ : గంగరాజు మోహనరావు

గొంతుకులతో తెలుగు చిత్రసీమను దున్నించే మీరు మనవాడి విషయంలోనూ అదే చేయ వచ్చుగా?" జశోద వెటకారంగా అంది.

జశోద ఇచ్చిన సలహాలు కాళీ వరప్రసాద రావుకి తెలియనివి కావు. అయినా మరో అస్త్రం వదిలాడు. "మనవాడు సన్నివేశ, సందర్భాను సారాలుగా, సంభాషణాపూర్వకంగా హావ భావాల్ని ప్రదర్శించలేడు. నటన కవి జీవ నాడులన్న సంగతి మరిచిపోకు."

"తెరంతా మొహం చూపెట్టి హావభావా లతో ప్రేక్షకుల మనసులను కదిలించి, స్పం దింపచేసే నటీనటులందరూ ఏనాడో విశ్ర మించేవారు. ఇప్పుడొచ్చే నటనా కౌశల్యమంతా గుంపులో గోవిందాయే కదా? ఒక్క జంట ప్రేమని తెలపడం కోసం నూరు మందితో నృత్యసహిత బృందగానాలు. ఒక నాయకుని శక్తి చూపించాలని ఒంటి చేత్తో వందమందిని చితకబాదించడం. నేనీమధ్యన చూసిన చలన చిత్రాల్లో తెరంతా నిండిన వదనాలు చూపిం చటల్లేదు కానీ, వాటి స్థానాన వేళ్ళు బిగించిన పిడికిళ్ళనీ, పమిటలు జారిన ఎదల్నీ, పుష్పా లచే అలంకరించిన నాభిల్నీ, వీలైనంతగా భుజాల కిందకి దిగజారిన, మోకాళ్ళ పైకి ఎగబాకిన దుస్తుల హద్దుల్నీ చూపిస్తున్నారు. నాయిక నటనా కౌశల్యమంతా అందాల్ని ఆర బోయడంలోనూ, నాయకుడి నటనాచాతుర్య మంతా ముష్టియుద్ధాలతోనూ చూపించేస్తు న్నారు. అందుకని మనవాడి విషయంలో కూడా ఆ బెంగ అనవసరమను కుంటాను" జశోద పట్టుదలగా అంది.

ఈ తరం చలనచిత్రాలపై తన భార్యకున్న విశ్లేషణాత్మక విజ్ఞానానికి ఒకింత విస్తు పోయాడు వరప్రసాదరావు. మాట మారుస్తూ, భార్య దృష్టి తప్పించుకుంటూ అడిగాడు "అమృతాంజనం ఉందా?"

"నా మాటలు సత్యదూరాలు కావు, వాస్తవ భరితాలు. అందుకే మీకు తలనొప్పి వస్తొం దనుకుంటాను. అయినా యిది మీ తాగుడు నొప్పో, నా వాగుడు నొప్పో మీకే తెలియాలి. మీరిక్కడ తలనొప్పి అని కూర్చుంటే, మనవాడు చలనచిత్ర నటనా చంచలత్వంతో చదువు కొండెక్కించేస్తాడు. అటుపైన ఏడ్చి మొత్తుకున్నా ప్రయోజనముండదు. ఆలోచించండి. మీరు అవునూ అంటే అమృతాంజనం రాస్తాను లేక పోతే వాడి గోల భరించలేక రోజుకో సీసాడు నేను రాసుకోవాలి."

కాళీ ప్రసాదరావుకి శిరోవేదన ఎక్కువైంది. "నీకెలా చెప్పాలో అర్థం కావటల్లేదు. మనవాడు నాయకుడుగా చిత్ర నిర్మాణానికి ఏ నిర్మాతా ముందుకు రాడు" అన్నాడు కణతలు పట్టుకుంటూ.

"మీరు దర్శకత్వం చేసిన ఎందరో నిర్మా తల చిత్రాలు వారికి కోట్లు గడించిపెట్టాయి. అయినా పైవాళ్ళని ఆశ్రయించడమెందుకు? నిర్మాతగా మీరే తియ్యొచ్చుగా?" జశోద మొండిగా అంది.

"నీకు నెత్తిన గంపా, నాకు చేతికి చెంబూ వస్తాయి" అన్నాడు కాళీ వరప్రసాదరావు వెకిలిగా నవ్వుతూ.

"అయితే ఆ శఠగోపం నిర్మాతల నెత్తి మీదే పెట్టండి. మీరు దర్శకత్వం వహించి, రెండు వందల రోజులు ఆడిన చిత్రాల నిర్మాతల మీద వత్తిడి తీసుకురండి. ఆ మాత్రం కృతజ్ఞతైనా తీర్చుకోని వారా వారు?" జశోద ఆశ్చర్యం జోడిస్తూ అంది.

"ఎక్కడైనా బావకాని వంగ తోటలో బావకాదంటారు. నిర్మాతలకి వ్యాపారం ముఖ్యం. వ్యాపార లక్షణం లాభార్జన కాని, నష్టం కాదు. శుభ్రంగా తిండి పుష్టీ, కండ పుష్టీ కలిగి బొద్దుగా, ముద్దుగా ఉండే మన దక్షిణాది భామల్ని కాదని అరువు గొంతుకులైనా పర్వాలేదని ఉత్తరాది భామల్ని తీసుకు రావడం ఎందుకు జరుగుతోందని? నాలుగు కాసులు రాలుతాయనేకదా!"

"మనవాడూ ఆ ఉత్తరాది భామల్ని చూసే నాయకుడువుదామని చొంగ కారుస్తున్నాడు. తప్పంతా మీ నిర్మాతలదే" అంటూ నింద వేసింది జశోద.

"అందుకా వీడికీ ఉన్మాదం?" వరప్రసాద రావు ఆశ్చర్యంగా అన్నాడు.

"లేకపోతే?" ప్రశ్నకి ప్రశ్నతోనే సమా ధానం ఇచ్చింది జశోద.

"నిర్మాతలు ఒప్పుకోరు. వాళ్ళని ఒప్పిం చినా, నాయికలు ఒప్పందాల కాయితాల్ని చింపేసి, నమస్కారం పెట్టి పారిపోతారు"

"ఏం, ఎందుకని?" జశోద ప్రశ్నించింది.

"మనవాడి ఆకారం అటువంటిది మరి" అన్నాడు. చివరికి అనక తప్పలేదు కాళీ వర ప్రసాదరావుకి.

"పాతిక ఎకరాల ఆస్తితో అడుగుపెట్టి, పాతికేళ్ళ నుంచీ మీతో కాపురం చేస్తున్నాను. ఎక్కడికి పారిపోయాను? పాతిక లక్షలు పుచ్చు కునే కుర్రది. ఓ రెండు మూడు నెలలు ఛాయా గ్రాహక పేటికల ముందు నిలబడడానికీ, ఓ రెండు గంటల సేపు తెరమీద ప్రేక్షకులకు కన బడడానికి అభ్యంతరం ఎందుకు చెప్పాలని? వృద్ధ నాయకులతో గెంతులు వేసే ఈ భామలు కాస్త అనాకర్షణీయంగా ఉన్నా వయసులో ఉన్న కుర్రవాళ్ళతో నటించడానికి అభ్యంతరం ఎందు కుండాలి? వాళ్ళకి కావల్సిన డబ్బిచ్చిన తర్వాత అలా అభ్యంతరం చెప్పే హక్కు వాళ్ళకి లేదు."

కాళీ వరప్రసాదరావుకి తగలకూడని చోట చాలా పెద్ద దెబ్బే తగిలింది. కడుపు తీపి జశోద చేత అంత మాట అనిపిస్తుందని ఊహించలేక పోయాడు. మౌనంగా ఉండిపోయాడు.

జశోదే మళ్ళీ అంది "అయినా తెలియకడు గుతానూ, చలనచిత్రాలు చూసే ప్రేక్షకులం

దరూ అందగాళ్ళేనా? అందగత్తెలేనా?"

కాళీ వరప్రసాదరావుకి ఓ చిన్న ఆసరా దొరికినట్లనిపించింది. మాటలు కూడదీసుకొని అన్నాడు. "నువ్వన్న మాటల్లో నిజం లేక పోలేదు. శరీర స్వరూపాలతో నిమిత్తం లేకుండా అందమైన కలలు కనే హక్కు మనసుకుంది. కాదనను. ఇదే కారణంగా డబ్బిచ్చి చలనచిత్ర ప్రదర్శనా మందిరంలో ప్రవేశించే సగటు భారతీయ ప్రేక్షకులకి, తెరమీద కష్టాలు కూడా అందంగానే చూపించవలసి వస్తుంది. చిరిగిన చీరల్లోంచి కూడా మెరుపులు చూపించవలసి వస్తుంది. అనాకారులైన నాయికా నాయకులను, ఎంత పాత్రోచితమైనా సహించే స్థాయికి భారతీయ ప్రేక్షకులు ఎదగలేదు. అయితే రూపంతో సంబంధం లేకుండా తమ వాక్పటిమతోనూ, నటనా కౌశల్యంతోనూ ఖ్యాతిచెందిన నటీనటులెందరో ఉన్నారు. అవి లేనప్పుడు కాస్త అండగా నిల్చేది అందమొక్కటే."

"ప్రేక్షకులెలా చచ్చి ఏడిస్తే నాకేం? మన ముద్దుకృష్ణుడి ముద్దు మీరు తీర్చవల్సిందే" అని జశోద గట్టి పట్టు పట్టింది.

"సరే, నువ్వింతగా పట్టుబడుతున్నావు కాబట్టి ఓ పని చేద్దాం. సంబంధం లేకపోయినా ప్రధాన కథా మార్గానికి సమాంతరంగా వినోదపు బాటలు వేసి, హాస్యాన్ని చొప్పించి చిత్రాలు తియ్యడం ఆనవాయితీగా మారిపోయింది. ముందస్తుగా మనవాణ్ణి ఆ బాటలో పెడదాం. ఈ లోపుగా ఆ చదివే చదువేదో శ్రద్ధగా చదివి ఓ కొలిక్కి తీసుకురమ్మని చెప్పు" అన్నాడు వరప్రసాదరావు రాజీమార్గం సూచిస్తూ.

"ఇంత బ్రతుకూ బ్రతికి ఇంటి వెనక పిడకల వ్యాపారం పెట్టినట్టుగా ఉంది మీ మాట. అలా చెయ్యడం మీకే తీరని అవమానం. మరో సంగతి ముద్దుకృష్ణ ఒక్కడే కాదు, మొత్తం మన నలుగురు సంతానమూ చదువుల్లో అంతంత మాత్రమే. అమ్మాయిల్నిద్దర్నీ పెళ్ళి చేసి పంపించగలం కానీ, అబ్బాయిలు జీవితంలో స్థిరపడే సంగతి గురించి కూడా ఆలోచించాలి" జశోద భర్త దృష్టికి మరో విషయం తీసుకొచ్చింది.

'ఆ పక్షంలో వాడి పన్నెండో తరగతి పూర్తవగానే, ఓ నా శిష్య దర్శకుడికి సహాయకుడిగా నియోగిస్తాను. అది బావుంటుంది కదా?" కాస్త సాలోచనగా అన్నాడు.

"మనవాడికి తెరమీది భాగోతం తప్ప, తెర వెనుక భాగోతం ఇష్టం లేదు. తెరమీద ప్రధాన పాత్రలో కనబడాలనేదే వాడి జీవిత లక్ష్యం. నాయిక ఎదల మీద తల వాల్చాలన్నదే వాడి ధ్యేయం. కన్నందుకు ఆ లక్ష్య సాధనకు అర్థం చూపే బాధ్యత మీదే" జశోద ఖరాకండీగా చెప్పేసి, లేచి వెళ్ళిపోయింది.

ఆ తర్వాత అనతికాలంలోనే ప్రముఖ దర్శక నిర్మాత కాళీ వరప్రసాదరావు తన తనయుడు ముద్దుకృష్ణ నాయకుడుగా ఓ చలన చిత్ర నిర్మాణం కావించాడు. ఆ చలన చిత్రం పేరు ముసుగువీరుడు. అనుకోని విధంగా ఆ చిత్రం ప్రేక్షకుల దయవల్ల కాస్త బాగానే ఆడింది. జశోద ఆనందానికి అవధులు లేకపోయాయి. కాళీ వరప్రసాదరావుకి రక్తపు పోటు అధికమైంది. తర్వాత, తర్వాత చచ్చినట్టు తీయాల్సిన చిత్రం కథకోసం, పేరుకోసం ఆలోచించి, ఆలోచించి బుర్ర వేడెక్కిపోయింది.

కాళరాత్రిలో కాలయముడు – చీకటి గదిలో నల్లపిల్లి – కారడవిలో కోయదొర – దొల్లమనిషి అను అదృశ్యవీరుడు ఇంకా? ←



## కాస్మోపాలిటన్ క్లబ్‌లో జస్టిస్ డాక్టర్ ఏ.ఆర్. లక్ష్మణన్ చిత్రపటం ఆవిష్కరణ

**చెన్నై నగరంలోని కాస్మోపాలిటన్ క్లబ్ మాజీ అధ్యక్షుడు, సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్. ఏ.ఆర్. లక్ష్మణన్ చిత్రపటాన్ని సుప్రీంకోర్టు న్యాయమూర్తి కె.జి. బాలకృష్ణన్ ఆవిష్కరించారు. క్లబ్ ప్రాంగ ణంలో జరిగిన ఈ కార్యక్రమంలో (26.2.2005 శనివారం సాయంత్రం 6.30 గం.లకు) ఎడమ నుంచి కుడికి : శ్రీయుతులు కె. గజపతి (గౌరవ కార్యదర్శి- కాస్మోపాలిటన్ క్లబ్), డాక్టర్ ఎం.ఏ.ఎం. రామస్వామి (ప్రో-ఛాన్సలర్- అణ్ణామలై యూనివర్సిటీ, క్లబ్ మాజీ అధ్యక్షుడు), ఆర్. గాంధీ (అధ్యక్షుడు-కాస్మోపాలిటన్ క్లబ్ సీనియర్ అడ్వకేట్), జస్టిస్ కె.జి. బాలకృష్ణన్ (సుప్రీం కోర్టు న్యాయమూర్తి) జస్టిస్ వి. వీరాసామి (రిటైర్డ్ జడ్జి, మద్రాసు హైకోర్టు), జస్టిస్ ఎస్. జగదీశన్ (ఛైర్మన్, ఇంటలెక్చువల్ ప్రోపర్టీ అప్పిలేట్ బోర్డు), జస్టిస్ వై. వెంకట నారాయణ (జడ్జి, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు)**

